# చీకటి బ్రతుకు

రచన :
శ్రీ డి. రామచంద్రము

(గత సంచిక తరువాయి)

తాను యిక మారు మాట్లాడలేదు. తాను హృదయము దెబ్బతింది. ఆమెకు కొడుకు సంగతి ఏమీ పట్టదు. ఒక రోజున తాను యిరుగుపొరుగు వాళ్ళతో కలిసి సినీమాకు వెళ్ళింది, తనతో వచ్చిన పొరుగింటావిడ భారతమ్మ టిక్కెట్ల వద్ద ముందు నిలుచున్న ఓ అందమయిన అమ్మాయిని తనకు చూపిస్తూ "అదిగో మీ ఆయన..." అని చెప్పింది ఆ సమయంలో తనకు అంతా అర్థమయింది. తన భర్త తనను సరిగా చూడకపోవడానికి, రాత్రిళ్ళు యింటికి రాకపోవడానికి మూలం అదా అనుకున్నది.

---

## "ఇంటి కోడలు"

ప్రముఖ నిర్మాత శ్రీ పి. మల్లిఖార్జునరావు మధు పిక్చర్స్ బానర్‌తో నిర్మిస్తున్న తమ సప్తమ చిత్రానికి "ఇంటికోడలు" అని పేరు పెట్టారు.

అత్తలూ-మామలూ, కొడుకులూ-కోడళ్ళూ, మామలూ కోడళ్ళూ, వియ్యంకులూ - వియ్యపురాళ్ళూ - అక్కా-చెల్లెళ్ళూ-అన్నలూ-తమ్ముడూ-బావ - మరదలు - తల్లీ-కూతుళ్ళూ-విభిన్న విరుద్ధ మనస్తత్వాలుగల వారిమధ్య నిత్యం సాగుతూవుండే కుటుంబ సమస్యలతో వీరందరూ ఒకచోట కూర్చుని చూడదగ్గ నవరస భరిత చిత్రంగా ఈ చిత్రం మలచబడుతోంది.

విశ్వనట చక్రవర్తి ఎస్.వి. రంగారావు, కృష్ణంరాజు గుమ్మడి, చంద్రమోహన్, మిక్కిలినేని, రావికొండల రావు, మాడా, సాక్షి రంగారావు, ప్రమీల, ఎస్. వరలక్ష్మి, రోజారమణి, జా॥ శ్రీరంజని, మాలతి, సూర్యకళ మొదలగువారు.

ఒక ప్రముఖ పాత్రలో పి. ఆర్, వరలక్ష్మి, అతిథి నటుడుగా రమణారెడ్డి.

మాటలు: ఆరుద్ర, పాటలు: ఆరుద్ర, కొసరాజు, డా॥ సి. నారాయణరెడ్డి, సంగీతం: చక్రవర్తి, ఛాయ: వి.యస్.ఆర్. కృష్ణారావు, కళ: ఎస్. కృష్ణారావు, కూర్పు, పి. శ్రీహరిరావు, నృత్యాలు: పసుమర్తి కృష్ణమూర్తి, అసోసియేట్ డైరక్టర్. గాధిరాజు కేశవరావు, దర్శకులు: లక్ష్మీదీపక్, నిర్మాత: పి. మల్లికార్జునరావు, విడుదల: శ్రీ ఫిలింస్.

---

అప్పటికి తాను వచ్చి పదిమాసాలేమో అయింది. అయితే పెళ్ళికి ముందునుంచే దానిని అంటిపెట్టుకుని వుండాలి. అయితే ఆ అందగత్తెను పెట్టుకున్నవాడు మళ్ళా పెళ్ళెందుకు చేసుకోవాలి పాపాత్ముడు? తను చేసే మోసాలు పెళ్ళి చాటున కప్పిపుచ్చుకోడానికి ఈ మానవ నాగరిక సమాజంలో మర్యాదకోసం పెళ్ళి చేసుకొని వుండాలి దుర్మార్గుడు. అని తనలో తాను ఆలోచిస్తూ దుఃఖపడ్డది. తన హృదయము ఈ సంఘటనతో పూర్తిగా కృంగిపోయింది.

ఒక రోజున తాను ఇంట్లో కూర్చుని ఏవో గింజలు బాగు చేస్తున్నది. ఇంతలో తన పుట్టింటినుంచి ఒక యువకుడు వచ్చి "మీ అమ్మ నీ యోగక్షేమాలు తెలుసుకు రమ్మంది" అంటూ వచ్చాడు. కొద్దిసేపు మాట్లాడక వెళ్ళిపోయాడు.

ఆ రోజు సెలవు దినము కాబట్టి తన మొగుడు ఇంటి వద్దనే వున్నాడు. ఆ యువకుడు వచ్చిపోవడం చూసి "ఆ యువకుడెవరు?" అని అడిగాడు.

తాను "మా పుట్టింటి యువకుడు" అని చెప్పింది.

"ఆహా! అదా సంగతి వాళ్ళ యిల్లు మీ ఇంటికి దగ్గరేనా? వాడు మీ యింట్లోకి ఎప్పుడు వస్తుండేవాడా?" అని తనను దీర్ఘాలు తీశాడు. ఇంకా ఎన్నో మాటలు అన్నాడు. అతడట్లా అంటూ వుంటే చేసుకున్న భార్యను మనసారా ప్రేమించలేని మగాళ్ళకు అనుమానాలు బహు ఎక్కువ కావచ్చు అనుకున్నది. నిజంగా పాపం ఆయన అనుమానానికి తగ్గట్టు ఆ యువకుడు తరువాత ఓ సారి "మీ అమ్మ మీ ఆయన యొక్క, నీయొక్క క్షేమాలు తెలుసుకురమ్మంది" అంటూ వచ్చాడు. ఆ యువకుడు వ్యాపారం మీద ఆ వూరు వస్తూ వుండడంచేత తన తల్లి ఆ యువకునితో చెప్పియుండవచ్చును.

రోజులు యిలా గడుస్తున్నాయి. తర్వాత ఒకరోజున రాత్రి దాదాపు పన్నెండు గంటల వేళకు ఆయనగారు తలుపు తట్టగా నిద్రలో వుండడమువల్ల తాను ఆలస్యంగా తలుపు తీసింది. భోజనాల వేళ కూడా దాటిపోయింది. యిక రాడనుకుని తలుపులు మూసుకుని మైమరచి నిద్రాదేవిలోకి దిగింది. మైమరచి నిద్రపోతున్నందుకల్ల నిద్రలో ఆయన కేకలు వినపడకపోవడంవల్ల ఆలస్యంగా తలుపు

తీసి యుండవచ్చు. అందుకు ఆయన ధుమధుమలాడుతూ "లోపల ఎవరితో సరసాలాడుతున్నావు? అంతలి గుండా వాడ్ని పంపడంలో ఆలస్యమయిందా?" అన్నాడు.

అప్పుడు తనకు పట్టరానంత దుఃఖము, క్రోధము ముంచుకొచ్చింది.

కానీ ఆయనగారికి ఏం జవాబు చెప్పాలో బోధపడలేదు. ఇక ఆ రోజునుండి ఆయన తనతో మాట్లాడడం బొత్తిగా మానివేశాడు. ఏ పని చెయ్యమని పురమాయించడము లేదు. ఇక యేమి చూసుకుని తానక్కడ వుండాలి? చేసుకున్న మొగుడు మంచిగా చూడకపోగా పైగా ఈ అపనిందలు ఒకటి భగవాన్ అనుకున్నది. ఇక తానక్కడ ఉండడానికి మనస్సు ఒప్పలేదు. తెల్లవారే తన అత్తతో చెప్పి తన పుట్టింటికి చేరుకుంది. అక్కడి విషయాలన్నీ తనను కని పెంచిన మాతృహృదయానికి (తల్లికి) చెప్పింది. తన తల్లి "ఎన్ని కష్టాలు పెట్టినా ఓపికతో అక్కడే వుండాలి కాని యిలా రావచ్చా" అని కోప్పడి "నేను తీసుకువెళ్ళి దిగవిడిచి వస్తానమ్మ" అన్నది.

అప్పుడు తాను "ఆయనగారికి అవసరంలేంది అక్కడ పడివుండడం దేనికమ్మా? ఆయనకు కావలసి ఎప్పుడు తీసుకు వెళ్ళితే అప్పుడు వెళ్ళడానికి తయారుగా వున్నానని" తన తల్లికి చెప్పింది. సరే అంది. తల్లి అక్కడ చిల్లరపనులు చేస్తూ జీవిస్తూ వుంది. తాను ఒక పుణ్యాత్మురాలి దగ్గర కుట్టుమిషన్ నేర్చుకుని యీ వూళ్ళో తనకు ఎవరో తెలిసిన వాళ్ళు వుండడంచేత యిక్కడకు వచ్చి మిషన్ కుట్టుకుంటూ జీవిస్తుంది.

* * *

పద్మకు సంబంధం ఖాయమైంది. ముహూర్తం కూడా ఒక శుభసమయంలో నిశ్చయమయింది. పెళ్ళి వరుడి గృహములో జరిగేటట్లు నిశ్చయించుకోవడం వల్ల పెళ్ళి రేపు అనగా పద్మ కాళ్ళకు పసుపులు, కళ్ళకు కాటుక, మెడనిండా నగలు, చెవులకు చక్కని రింగులజోడు, తలనిండా పూలు, బుగ్గన చుక్కతో పెళ్ళికూతురై రుక్మిణి ఇంటికి వచ్చి పెళ్ళికి రమ్మని రుక్మిణిని పిలిచింది.

"ఈ ఆనంద సమయంలో, ఈ శుభ ఘడియల్లో నీతో పాటు నేను వచ్చి నీ సమీపములో సరిసమాన పాలు పంచుకునే అర్హతలో లేనమ్మా!" అని విచారవదనంతో అంది రుక్మిణి.

విధిలేక పద్మ యిక బదులు మాట్లాడలేకపోయింది.

ఆ మరుసటి రోజే పద్మకు అతివైభవంగా వివాహం జరిగింది.

PHONE OFFICE : 22168
RES: 32518

Grams : "PALASIRAMA"

మా తయారింపులు :

"SVF" ఎలెక్ట్రికల్ మోటారులు "SVF" సెంట్రిఫ్యూగల్ పంపులు

స్లైడ్ రీల్స్ మరియు W-1 స్ప్లిట్ పుల్లీస్.



మీ వ్యవసాయానికి కావలసిన నీళ్ళను,

అతి సులువుగా సరఫరా చేయగలదు.



: వివరములకు :

SRI VENKATESA FOUNDRY
9/152, Patel Road,
COIMBATORE-641009.

Sales Branch :
SRI VENKATESA FOUNDRY
12-A, Thambu Chetty St., Madras-600001
54, Perumal Koil St, TIRUPUR-638604.

తర్వాత రుక్మిణి దగ్గరకు పద్మ తప్ప వేరేపిల్లలు అంతా వచ్చి కుట్టుపని బాగా నేర్చుకుంటూనే వున్నారు. రోజులు గడిచిపోతున్నవి. ఒక రోజున పోస్టు మనిషి రుక్మిణికి ఒక ఉత్తరం యిచ్చి వెళ్ళిపోయాడు. ఆ ఉత్తరము వెనుక అడ్రసు చదువుకోగా పద్మ వ్రాసింది. వెంటనే విప్పి చదవసాగింది.

మహాలక్ష్మి సమానురాలైన వదినగార్కి—

నీ ప్రియమైన పద్మ హృదయపూర్వక నమస్కారములు. ఇక్కడ మేము అంతా క్షేమము కాని, ఒదినా నిన్నుచూచి ఎన్నాళ్ళో అయినట్లున్నది. ఈ నెల పదిహేను రోజులబట్టి నిన్ను తలవని రోజంటూ లేదు. నా మనస్సంతా నీమీదనే యున్నది. ఒకసారి వచ్చి పోవలెను. నీ రాక కోసం ఎదురు చూస్తుంటాను.

ఇట్లు

నీ పద్మ.

రుక్మిణి ఉత్తరము చదువుకోగానే తన ఆనందమునకు పట్టపగ్గాలు లేకుండా పోతున్నాయి. అంతలోనే ఒక వ్యక్తి లోపలకి వచ్చాడు. ఆయన వయస్సు దాదాపు 53 యేండ్లు వుండవచ్చును. ఆయన తల నెరిసిపోయింది. తెల్లని దోవతి, లాల్చి, వుత్తరీయం సామాన్యమైన బట్టలు వేసుకున్నాడు. ఆ వ్యక్తిని రుక్మిణి చూసి ప్రేమతో "రా రామయ్యతాత ఎప్పుడు రావడం? ఇలా కూర్చో" అంది. అతడు అక్కడవున్న చాపమీద కూలబడుతూ "ఈ వూరు కొద్ది పనివుండి వచ్చి నిన్ను ఓ మారు తిలకించి పోదామని వచ్చానమ్మాయ్" అన్నాడు.

"ఇంటివద్ద విశేషాలేమిటి తాత?" అనడిగింది రుక్మిణి.

"విశేషాలేమున్నై. మీ అమ్మకు మొన్న నాలుగైదు రోజులు జ్వరం తగిలింది. వెంటనే డాక్టరు వద్దకు వెళ్ళి ఇంజక్షనులూ యింకా ఏమో తీసుకుంది. ఇప్పుడు కాస్త ఆరోగ్యంగానే యున్నది. ఆమెకేముంది. నీమీదే బెంగ. ఎప్పుడూ నిన్ను గురించే బాధపడుతున్నది. అమ్మ నీ క్షేమం కనుక్కురమ్మంది అమ్మాయ్. అయితే నీకిక్కడ బాగా వుంటున్నదా అమ్మాయ్!" అని అడిగాడతడు.

"పరవాలేదు తాతయ్య కుట్టుపని జోరుగా వస్తుంది" అంది రుక్మిణి.

"నీ దగ్గరేమైనా డబ్బులున్నాయా అమ్మాయ్? మీ అమ్మ నిన్ను అడగమంది. ఎవరో పాతబాకీ వాళ్ళు అడుగుతున్నారట" అన్నాడతడు.

తాతయ్య "నా దగ్గిర పాతిక రూపాయలు వున్నై యిస్తా పట్టుకెళ్ళు."

అయితే చూడు "మీ హైమావతికి సంబంధం కుదిరిందా" అని అడిగింది.

"సంబంధం కొత్తగూడెంలో కుదిరింది అమ్మాయ్, కుర్రాడు బ్లాకు ఆఫీసులో క్లర్కుగాపని చేస్తున్నాడట ఆయనగార్కి కట్నాలు కిందమీద బెట్టి చిట్టచివరికి వేయి నూట పదహారులు (1116) కట్నానికి వప్పించేసరికి తాత ముత్తాతలు దిగి వచ్చారు" అతడు కాసేపు ఆ మాట ఈ మాట మాట్లాడి "డబ్బులు ఇవ్వమ్మాయ్ యిక వెళతాను" అని అన్నాడు.

"భోజనం చేసి పోదువుగాని తాత" అని రుక్మిణి పలకగానే "అయ్యోరామా! ఇప్పుడు భోజనం కాదు, మళ్ళీ సారి భోంచేద్దాంకాని త్వరగా ఇల్లు చేరుకోవాలా" అని రుక్మిణి దగ్గర డబ్బులు తీసుకుని వెళ్ళిపోయాడు.

తర్వాత పదిహేను రోజులకు పోస్టు జవాను రుక్మిణికి ఒక వుత్తరము యిచ్చి వెళ్ళాడు. అది పద్మ వ్రాసింది. వ్రాసిన ఉత్తరంలోని సారాంశము యిది.

వదినా నీ ప్రియమైన పద్మమీద కఠినము దాల్చడము ధర్మంకాదు. రాత్రిళ్ళు నీవు నా కళ్ళలోనే కనిపించుచున్నావు. నేను పరాధీనము అయిపొయ్యాను. నేను నిన్ను కలుసుకోవాలంటే పుట్టింటికి వచ్చినప్పుడు తప్ప వీలులేదు. నా మనస్సంతా నీమీదే యున్నది. కావున

"టిటోని" బనియన్లు

అతి మేలైనది!!




ఏజెంట్లు లేని ఊళ్ళలో ఏజెంట్లు కావలెను.

——: వివరములకు :——

TITONI KNITTING COMPANY

TIRUPUR - 638604

నీవు తప్పక ఒకసారి వచ్చి పోవలయును. ఏమో వ్రాశావని అశ్రద్ధ చేయవద్దు వదినా. నీ రాక కోసం వేయి కన్నులతో ఎదురు చూస్తుంటాను అని వ్రాసింది.

రుక్మిణి బయలుదేరడం ఈ ఉత్తరంతో తప్పనిసరి అయింది. ఆ మర్నాడు రుక్మిణి చీకటితో లేచి లాంతరు పెట్టుకుని తొందరగా వున్న బట్టలను రైలు వెళ్ళేదాకా పట్టి మిగతా గుడ్డలు దాచింది. చెల్లెవద్ద సెలవు తీసుకుని తీరా రైలు స్టేషన్ వచ్చి రైలెక్కి కొత్తగూడెంలో దిగింది. రైలు దిగి గేటు వద్ద టిక్కెట్టు యిచ్చి వంతెన మీదుగా నడుస్తుంటే, బండి కావాలా అని గుర్రబ్బండి వాళ్లు, రిక్షావాళ్ళు తీరా అక్కడే దించాడు. రిక్షావాడికి ఒక రుపాయి యిచ్చి లోనికి వెళ్ళింది. రుక్మిణి లోపల అడుగు పెట్టేసరికి కూర్చుని యేదో కుట్టుకుంటున్న పద్మ రుక్మిణి చూచి సంతోషంతో "రా! వొదినా!" అంటూ ఒక్క గంతులో రుక్మిణికి ఎదురుగా వెళ్ళి "నిన్ను చూసి యెన్నాళ్లో అయినట్టుందో దినా" అని వసారాలోకి తీసుక వచ్చి "మా వారు లోపల లేరులే వొదినా యిప్పుడే బైటికి వెళ్ళారు." అంటూ ఆప్యాయంగా రుక్మిణిని లోనికి తీసుక వెళ్ళింది. సరాసరి పెరట్లోకి తీసుక వెళ్ళి కాళ్ళకు నీళ్ళిచ్చి ఆమె కాళ్లు కడుక్కున్న తర్వాత యిది వంటగది, ఇది పడకగది అని పద్మ రుక్మిణికి చూపించింది. ఆటు తర్వాత యిద్దరూ చివరి హాల్లోకి వచ్చారు. ఆ హాల్లో రకరకాల క్యాలెండర్లు, ఫోటోలు వ్రేలాడదీసి వున్నవి. గోడన వున్న ఓ క్యాలెండరును రుక్మిణికి చూపిస్తు "ఈ క్యాలెండరు చూశావా అక్కా! యిందులోవున్న సీమ నీలి టేబిలు గుడ్డమీద కుట్టాలని చూస్తున్నాను. నీ దయ వల్ల యిప్పుడు బాగా కుట్ట గలుగుతున్నాను" అని చెప్పింది.

రుక్మిణి ఆ క్యాలెండరును చూచి "అందులోవున్న సీనరీ మొదలైన చెట్లూ కుట్టులోకి రాకపోయినా సెను లన్నీ బాగా కుట్టవచ్చు" అంది.

అలా ఆ పటాన్ని చూస్తున్న రుక్మిణి చూపులు అవతల వున్న మరో పటం మీదికి మళ్ళినవి. అది పద్మ పెళ్ళికి వాళ్ళ దంపతులు తీసుకున్న ఫోటో. ఆ దంపతు లిరువురు మెడలో పూలమాలలతో అలంకరించుకుని అందముగా వున్నారు. ఫోటో చూసేసరికి రుక్మిణి గుండె ఆగినంత పనైంది. "బడుతిలో పడ్డ ఎలుక లాగా బాధ పడసాగింది" ఇక అక్కడ నిలవలేదు. ఆ ముచ్చుకొచ్చె ఆవేశంతో చరచరా వీధి గుమ్మం వైపు నడిచిపోయింది. వదిన చేత ఆ పటంలోని నెమలీ బొమ్మ గీయించి ఆమె చేతనే మొదలు పెట్టించాలి అని ఆలోచిస్తున్న పద్మ అటు చూసేసరికి రుక్మిణి వీధి గుమ్మంలోకి వెళ్ళింది. అప్పటికే రుక్మిణి గుమ్మం దిగి రోడ్డెక్కి చరచర వెళ్ళి పోతున్నది. పద్మకు యిదేమి అర్థముకాలేదు. మాటా ముచ్చట్లు లేకుండా యెక్కడికి పోతున్నట్లు అనుకుని "వొదినా! వొదినా! ఓ వొదినా" అని బిగ్గరగా కేకలు వేసింది. పట్టరాని దుఃఖాన్ని దిగమ్రింగుతూ రుక్మిణి తిరిగైనా చూడకుండా వెళ్ళిపోసాగింది. వచ్చి కొద్ది సేపైనా కాలేదు, వొదినా అట్లా యెందుకు వెళ్ళిపోతున్నదో అర్థముకాక పద్మ గుమ్మంలో కొయ్యబారి నిలబడిపోయింది. ఆమె దుఃఖమునకు అవధులు లేకుండా పోయాయి.

(సంపూర్ణం)

ఆరోగ్య సౌభాగ్యములకు మహిళలు
ఆధారపడునవి
ఆరోగ్య అనారోగ్య పరిస్థితులలో
లోధ్ర
గర్భపోషణకు, సుఖప్రసవమునకు
గర్భరక్షక
వేవిళ్ళకు, మలబద్ధకమునకు
మాదీఫల రసాయనం
ప్రసవానంతరం బలమునకు. క్షీరవృద్ధికి
సౌభాగ్య శొంఠి
కేసరి కుటీరం ప్రైవేట్ లిమిటెడ్
మద్రాసు-600014
ఏజెంట్లు :
(సీతారామ జనరల్ స్టోర్సు ఏజెన్సీస్)
విజయవాడ.